# P.R.T.U

## 2019-2020 ఆర్థిక సంవత్సరము - ఆదాయపుపన్ను గణన

Finance Act- 2019 ప్రకారము ది. 1-4-2019 నుండి 31-3-2020 వరకు వర్తించే విధంగా ఆదాయపుపన్ను చట్టము (1961)లో 2019-2020 ఆర్థిక సం॥నకు ఉద్యోగుల జీతాదాయమునకు సంబంధించి అనేక మార్పులు చేర్పులు చోటుచేసుకున్నవి. వాటిని పరిశీలిద్దాం.

**1. ఆదాయపుపన్ను శ్లాబులు:-**

| కేటగిరీ | 2019-2020 ఆర్థికసంవత్సరము మరియు 2020-21 మదింపు సం॥నకు ఆదాయపు పన్ను శ్లాబు | |
|---|---|---|
| | శ్లాబు | పన్నురేటు |
| 60సం॥లలోపు పురుషులకు | రూ. 2,50,000 వరకు | పన్ను లేదు |
| | రూ. 2,50,001 నుండి 5 లక్షల వరకు | 5% |
| | రూ. 5,00,001నుండి 10 లక్షల వరకు | 20% |
| | రూ. 10 లక్షల పైన | 30% |
| 60సం॥లలోపు మహిళలకు | రూ. 2,50,000 వరకు | పన్ను లేదు |
| | రూ. 2,50,001 నుండి 5 లక్షల వరకు | 5% |
| | రూ. 5,00,001నుండి 10 లక్షల వరకు | 20% |
| | రూ. 10 లక్షల పైన | 30% |
| 60సం॥లపైన 80సం॥లలోపు అందరకు | రూ. 3 లక్షల వరకు | పన్ను లేదు |
| | రూ. 3 లక్షల నుండి 5 లక్షల వరకు | 5% |
| | రూ. 5,00,001నుండి 10 లక్షల వరకు | 20% |
| | రూ. 10 లక్షల పైన | 30% |
| 80సం॥లపైన అందరకు | రూ. 5 లక్షల వరకు | పన్ను లేదు |
| | రూ. 5,00,001నుండి 10 లక్షల వరకు | 20% |
| | రూ. 10 లక్షల పైన | 30% |
| ఆరోగ్య మరియు విద్యాసెస్సు :- చెల్లించవలసిన ఆదాయపుపన్నుపై 4% | | |

**ప్రామాణిక మినహాయింపు**(Standard Deduction):-**రూ.50,000/-**U/s16(i(a))

**3. ఆదాయము నుండి పొందగలిగే మినహాయింపులు :-**

1) ప్రభుత్వ, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు పెన్షన్ స్కీమ్‌లకు సం॥నకు చెల్లించే ప్రీమియం రు. 1.5 లక్షలవరకు గరిష్టంగా మినహాయింపు 80CCCప్రకారం పొందవచ్చు.

2) ది. 1-9-2004 తరువాత నియమించబడిన ఉద్యోగులు NPS కు, CPS క్రింద చెల్లించే మొత్తమును సెక్షన్ 80CCD క్రింద మినహాయింపు. గరిష్టం రూ. 1.5లక్షలు. 80CCD (బి) కిందCPS చందాలో రూ. 50,000/-ల వరకు NPS లో పొదుపుగా పరిగణించవచ్చు. CPS చందా రూ. 50,000/-+80C+80CCD +80CCD(1) రూ. 2 లక్షలు గరిష్టము.

3) ఆధారితులు వ్యాధిగ్రస్తులై ఉంటే Insurance Premium క్రింద చెల్లించే మొత్తము గరిష్టంగా రు. 25,000/- వరకు సెక్షన్ 80D ప్రకారము అనుమతించబడును. సీనియర్ సిటిజన్ అయితే రూ. 50,000

4) వికలాంగులైన భార్య/భర్త/పిల్లలు ఆధారితులైన సోదరి, సోదరుడు, తల్లి, తండ్రి కొరకు మెడికెల్ ఇన్సూరెన్స్ ప్రీమియం లేక ఖర్చుల క్రింద సెక్షన్ 80DD ప్రకారము రు. 50,000/- నుండి రు.1 లక్ష వరకు (40% వైకల్యముంటే రు. 75,000/-, 80% పైనుంటే రు 1.25 లక్షలవరకు) అనుమతించబడును. అయితే 60 సం॥లు పైబడిన సీనియరు సిటిజన్ల మెడికల్ ఇన్సురెన్స్ ప్రీమియం క్రింద అదనముగా రు. 20,000/- వరకు ఆదాయపు పన్నునుండి మినహాయించబడును.

5)సెక్షన్ 80U క్రింద అంగవికలురుకు 40% వైకల్యము వారికి రు. 75,000/-, 80% కన్నా ఎక్కువ వైకల్యము కలవారికి రు. 1.25,000/- వరకు మినహాయింపు.

6)సెక్షన్ 80E ప్రకారము ఆధారితులకొరకు మరియు వ్యక్తిగతంగా తీసుకున్న విద్యారుణాలపై 8 సం॥ల వరకు వడ్డీ పూర్తిగా మినహాయింపు.

7) ఇంటిరుణముపై చెల్లించే వడ్డీ రు. 2,00,000/ వరకు మినహాయింపు కలదు. భార్యాభర్తలు జాయింట్‌లోన్ (EMI షేర్ చేసుకొంటే) తీసుకొన్నయెడల ప్రతిఒక్కరికి రూ. 2 లక్షల వరకు వడ్డీమినహాయింపు వర్తించును. సెక్షన్ 24 ప్రకారము.ఇంటిపై వచ్చే కిరాయిని ఆదాయంగా చూపితే ఋణముపై వడ్డీ రూ. 2 లక్షల వరకు మినహాయింపు కలదు.

**4. ఆదాయముగా పరిగణించబడని అంశములు:-**

1) పదవీ విరమణ తర్వాత పొందే GPF/GIS/APGLI మరియు నగదుగా మార్చుకొన్న సంపాదిత సెలవు, అర్ధజీతపు సెలవు. 2) కన్వేయన్స్ ఎలవెన్స్.గరిష్టముగా నెలకు రూ. 3200. 3) తల్లి, తండ్రి, భార్య, పిల్లలు ఆధారపడిన సోదర, సోదరీల మరియు స్వంత వైద్యఖర్చులకు పొందిన మెడికల్ రీయింబర్స్‌మెంట్. 4) L.T.C. పై పొందిన ప్రయాణ భత్యము. 5) L.P.G.పై సబ్సిడీ. 6) PF/APGLI లపై అప్పుగా పొందిన సొమ్ము మొ॥నవి.

**5. వృత్తిపన్ను:-** ఉద్యోగి సం॥లో చెల్లించిన వృత్తిపన్ను ఆదాయము నుండి పూర్తిగా మినహాయించ బడును.

**6. ఆదాయముగా పరిగణించబడే జీతభత్యములు:-** Pay, D.A, H.R.A., I.R., CCA., బోనస్, సబ్‌సిస్టెన్స్ అలవెన్స్, మెడికల్ అలవెన్స్, అదనపు ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవ్ జీతము, సెలవుకాలపు జీతము, పి.ఆర్.సి. బకాయిలు, స్టెప్‌అప్, ఎ.ఎ.యస్. మొ॥నవి ఆదాయముగా పరిగణించబడును.

**7.** U/s 87A ప్రకారము టాక్సబుల్ ఇన్‌కమ్ (అన్ని మినహాయింపులు పోను తీసివేసిన తరువాత రూ.3.5 లక్షలలోపు ఉంటే గరిష్టముగా రూ. 2500/- వరకు పన్నురిబేటు కలదు).

**8. ఆదాయపు పన్నుకు సంబంధించి ఏఏ ఫారములు సమర్పించాలి?**

1) జనవరి, ఫిబ్రవరి మాసములలో calculation sheet తో సహా Form-16 పూర్తిచేసి DDO లకు ఇవ్వాలి. ప్రతి ఉద్యోగి ఆదాయపు పన్నుపరిధిలోనికి రాకపోయినా "PAN" కార్డును విధిగా పొందాలి. దీని కొరకు దగ్గరలో ఉన్న I.T. Practitioner ను సంప్రదించాలి.

2) నికర ఆదాయము రు. 5 లక్షల కంటే ఎక్కువ ఉన్నవారు, బ్యాంకు, పోస్టాఫీసులలో వడ్డీ ద్వారా రు. 10.000/-ల కంటే ఎక్కువ ఆదాయము కల salaried employees మరియు ఒక employer కంటే ఎక్కువ employers వద్ద జీతము పొందువారు "SAHAJ" ఫారములో Return ను 31 జూలై, 2020 లోపు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ వారికి సమర్పించాలి.

3) DDO లు e-filing ద్వారా TDS వివరములను I.T. Practioner సహాయముతో(ప్రతి మూడు నెలలకు) online లో పంపాలి. యస్.టి.ఓ.ల నుండి BIN తీసుకొవాలి.

**9. డ్రాయింగ్ అధికారుల పరిధిలో లేని మినహాయింపులు :-**

సెక్షన్ 80G మరియు సెక్షన్ 80DDB క్రింద జమచూపే మినహాయింపులు డ్రాయింగ్ అధికారులు అనుమతించకూడదని, అవి Income Tax Department యొక్క Assessing అధికారులు Income Tax return (Sahaj)ను జులైలో సమర్పించేటపుడు మాత్రమే అనుమతించి, అధికముగా చెల్లించిన మొత్తమును Refund ఇస్తారని I.T. Department - DTA/DDOలకు సర్క్యులర్ రూపంలో ఆదేశాలు ఇచ్చినది. (vide E.No. TDS/clarification/1011 dt. 15.12.11 of Addl. Commissioner I. T. Dept., Hyderabad)

**80 G :-** P.M. రిలీఫ్ ఫండ్, C. M. రిలీఫ్ ఫండ్ వంటి 100% మినహాయింపు గలవాటికి ఇచ్చే చందాలు తప్ప 80G క్రిందకు వచ్చే 50%/ 30% మినహాయింపు పరిధిలోకి వచ్చే ఏ ఇతర చందాలను DDO అనుమతించరాదు.

గమనిక:- 80G మినహాయించకముందు, నికర ఆదాయములో 10% కన్నా ఎక్కువ సొమ్మును 80G క్రింద వర్తించే చందాలుగా అనుమతించరాదు.

**80 DDB :-** Cancer, Talassemia, Haemophilia, Nuerolological diseases, Aids మరియు Chronic renal Failure వంటి ప్రాణాంతక వ్యాధులతో సంబంధిత ఆర్థిక సం॥లో బాధపడుచున్నవారు మరియు వారిపై ఆధారపడిన తల్లి, తండ్రి, భార్య/భర్త, పిల్లలు, సోదరుడు, సోదరి వారికి వైద్యఖర్చుల నిమిత్తము రు. 60,000/- (60 సం॥పైబడితే రు. 80,000/-) వరకు సెక్షన్ 80DDB కింద మినహాయింపు కలదు. Form 10-I లో ప్రభుత్వ Hospital లో పనిచేసే Specialist Doctors చే ఖర్చుల వివరములతో సహా గల ధృవపత్రము ఉంటేనే ఈ మినహాయింపు వరిస్తుంది. ఈ మినహాయింపు IT Dept. Assesing Officer పరిధిలోనిది.(DDO పరిధిలోకి తెచ్చుటకు ప్రాతినిధ్యం చేయాలి).

**10. పొదుపు పథకాలలో నిల్వకు రూ.1.5 లక్ష వరకు అనుమతి :**

పొదుపు పథకాలైన GPF, ZPPF, PLI, LIC, GIS, CPS, NSC, APGLI, PPF, KVP, SBI Life, ఇంటిరుణంపై చెల్లించు అసలు మరియు ఇద్దరు పిల్లలకు ఏ తరగతి వరకైనా చెల్లించిన ట్యూషన్ ఫీజు మొదలైన వాటికి సెక్షన్ 80C ప్రకారము గరిష్టంగా రు. 1.5లక్షల వరకు పొదుపు చేయుటకు అనుమతించబడినది. 80C, 80CC లలో కలిపి రు. 1,50,000/-ల వరకు పొదుపు పథకాలలో జమకు అనుమతించబడును.

**రాజీవ్‌గాంధీ ఈక్విటీ సేవింగ్స్ స్కీమ్ :**కేంద్రప్రభుత్వము ప్రకటించిన ఈ స్కీమ్‌లో పొదుపుచేసిన సొమ్ములో 50% గరిష్టముగా రూ. 25,000/-(పొదుపు రూ. 50,000/-ల) వరకు సెక్షన్ 80CCG క్రింద అదనముగా పొదుపుచేయుటకు అనుమతించబడినది. అనగా 80C, 80CC, 80CCD, 80CCG క్రింద మొత్తము రూ. 1,75,000/-ల వరకు పొదుపు పథకాలలో జమచేయుటకు అనుమతించబడును.

నూతన పెన్షన్ పథకము క్రింద చెల్లించే ప్రభుత్వ వాటా గరిష్టముగా 10% పొదుపు పథకము క్రింద వర్తించబడదు. ఆదాయముగా పరిగణించబడును.

**11.** H R A **మినహాయింపు ఫార్ములా :-** ఈ క్రింది వానిలో ఏది తక్కువైతే అంత ఆదాయము నుండి మినహాయింపు పొందవచ్చును.

1) ఇంటి అద్దె భత్యముగా పొందిన మొత్తము, 2) ఇంటి అద్దెగా చెల్లించిన మొత్తము - 10% మూల వేతనము, (రాష్ట్రప్రభుత్వ OPS ఉద్యోగులకు కరువుభత్యం పింఛన్‌కు పరిగణించబడదు.కనుక డి.ఏ.ను కలుపనవసరము లేదు.). 3) 50% వేతనము (మెట్రోనగరములు), 40% వేతనము (పట్టణాలు, గ్రామాలు)

Note:

1) ఇంటి అద్దె అలవెన్సు (ఇంటిఅద్దె కాదు) నెలకు రు. 3000/- కన్నా (సం॥నకు సరాసరి రు. 36,000/లు) ఎక్కువ పొందుతున్నవారు, దానికి మినహాయింపు పొందాలంటే విధిగా **"ఇంటి అద్దె రశీదు"** DDO కు సమర్పించాలి. 2) స్వంత ఇంట్లో నివసించువారికి HRA మినహాయింపు వర్తించదు. 3. వార్షిక ఇంటి అద్దె 1 లక్ష కంటె ఎక్కువైన ఇంటి యజమాని పేరు పాన్ సమర్పించుట తప్పనిసరి.

**12. ఆదాయము పన్నును ఎట్లు చెల్లించవచ్చు?:-**

ఆదాయపు పన్నును శ్లాబులకనుగుణంగా తాత్కాలికంగా మదింపుచేసుకొన్నచో సుమారుగా చెల్లించవలసిన ఆదాయపు పన్ను తెలియును. ఈ మొత్తమును ప్రతి నెలలో కొంత చొ॥న ఉద్యోగి ప్రణాళికాబద్ధంగా online జీతాల బిల్లులో మినహాయించుకొన్నచో జనవరి, ఫిబ్రవరి మాసములలో అధికభారము పడకుండా ఉండును. ప్రతినెల DDO నుండి IT మినహాయించిన షెడ్యూల్‌ను (C.F.M.S. Bill No. మరియు తేదీతో సహా) తీసుకొని భద్రపరచుకోవాలి. జనవరి నెలలో ఆదాయపు పన్నును Form-16 ప్రకారము మదింపు చేసుకొని అధికముగా చెల్లించవలసినది ఏమైనా ఉంటే ఫిబ్రవరి 2020 నెలలో మినహాయించుకోవచ్చును. షెడ్యూల్‌లో PAN తప్పనిసరిగా పొందుపరచాలి.

ఆదాయపు పన్నును సక్రమంగా చెల్లించుట ప్రతి పౌరుని సామాజిక, రాజ్యాంగ బాధ్యత. ఉపాధ్యాయులు ఈ బాధ్యతను సక్రమంగా నెరవేర్చి ఉద్యోగ వర్గాలకు ఆదర్శంగా ఉండాలని ఆశిస్తున్నాము.

అభినందనలతో.....................

సి.వి.యస్.మణి, & జి.వి.యస్. రామకృష్ణ

PRTU

# P.R.T.U

## Details of income Tax Calculation for the salaried for the Financial Year 2019-20, Assessment Year 2020-21

**I) Income Tax Slabs**

| For Men employees | | For Women employees | |
|---|---|---|---|
| Upto Rs. 2.5 Lakhs | Nil | Upto Rs. 2.5 Lakhs | Nil |
| From Rs. 2.5 to 5 Lakhs | @ 5% | From Rs. 2.5 to 5 Lakhs | @ 5% |
| From Rs. 5 to 10 Lakhs | @20% | From Rs. 5 to 10 Lakhs | @20% |
| Above Rs. 10 Lakhs | @30% | Above Rs. 10 Lakhs | @30% |

**II) Surcharge & Cessess :**

i) Surcharge @ 10% will be levied 50 Lakhs to Rs. 1 Crore

ii) Health & Education Cess @ 4% on I.T. paid.

☛ Standard Deduction:-Rs. 50,000/\` U/s16(i(a))

**III) 100% Exemption from Income :**

i) HRA as per formula U/s 10 without taking D.A. inn count, (ii) conveyance allowance U/s 10, Rs.3200/- p.m., (iii) Medical Reimbursement, (iv) P.T. U/s 16, (v) Housing Loan interest upto Rs. 1.5 Lakh U/s 24 (borrowed after 1-4-99)/interest upto Rs. 2 Lakh U/s 24 (borrowed after 1-4-2015) (vi) Interest on Education loan taken for self or dependents (spouse, son, daughter, brother) U/s 80E, (vii) contributuin to CMRF/PMRF/U/s 80G, (viii) P.P.F. Interest, (ix) Retirement benefits.(x) LTC(xi) LPG subsidy

**IV) Deductions allowed under chapter VIA from Income :**

i) Health Insurance premium of self & Dependent upto Rs.25,000/ p.a. U/s 80D (Rs.50,000/- in case of senior citizens)

ii) Expenses of Medical Treatment of Handicapped Depen dent upto Rs. 75,000/ U/s80DD (for disability 80% or more deduction in Rs1,00,000 for senior citizensRs.1,25,000/)

iii) Expenses of Medical Treatment of cancer, Heart, Nuero for self or dependent upto Rs. 60,000/- U/s 80DDB (Form 10-1 need to be enclosed from the Govt. Civil Surgeon from FY17-18)Rs. 1,00,000/- for senior citizen U/s 80DDB (DDOs CAN NOT ALLOW THIS DEDUCTION only IT department can.)

iv) Physically Handicapped assessee (proper certificate should be enclosed) for First Assessment year upto Rs. 75,000/-(for more than 80% disability Rs. 1,25,000/-) may be exempted from income U/s 80U.

**V) Total deductions upto 1.5 Lakh only**

i) Amount deposited for getting pension scheme upto Rs. 1,50,000/- U/s 80CC (Ex. LIC, Pension Fund)

ii) Premium to Contributory pension scheme upto 10% of the salary U/s 80CCD

iii) U/s 80C SAVINGS (Total Rs. 1.5 Lakh only)LIC + PF + APGLI + NABARD BONDS + TAX SAVINGS + FIXED DEPOSITS FOR MORE THAN 5 YEARS + HOUSING LOAN PRINCIPLE + GIS + PLI + ICICI BONDS + IDBI BONDS + TUITION FEES OF TWO CHILDREN (limited to 1.5 Lakh)+Sukanya samrudhi yojana (Maximum 1.5 Lakhs) MAY BE EXEMPTED FROM INCOME UPTO Rs. 1.5Lakh (savings, U/s80CC+80CCD+80C should be less than Rs. 1,50,001/- only.

**VI) New Section 80CCG from financial year 2014-15:** Maximum savings @ Rs. 25,000/- ( on 50% of Rs. 50,000/- investment) for savings under Rajiv Gandhi equity share U/s 80CCG . Hence the limit of 80C + 80CC + 80CCD + 80CCG = 1.75 lakhs)

VII) U/s 80EE :- Deduction of an additional amount maximum Rs. 1 Lakh is allowable in respect of interest payable onhome loan if it sanctioned in FY 2013-14 not exceeding Rs. 40 Lakhs and the interest claimed for deduction under this section cannot claimed u/s 24 from Assessment year 2020-21.

VIII) U/s 80CCD (1B):- A CPS employee can take advantage of deduction from taxable income towards investment in NPS/CPS for maximum upto Rs. 50,000/- u/s 80CCD(1B) in addition to overall limit of Rs. 1.5 Lakhs u/s 80CCE (80C & 80CCC & 80CCD) Tax free upto 60% NPS withdrawals.

IX) U/s 87A **from AY 2018-19 (FY 2017-18) The rebate is restricted to people having Total income upto Rs, 3.5 Lakhs only and the rebate U/s 87A has been reduced to Rs. 2500/-**

VISIT :
www.gunturbadi.in
for INCOME TAX CALCULATION SOFTWARE PROGRAMMES

## INCOME TAX MODEL CALCULATION FINANCIAL YEAR 2019-20 (A. Y. 2020-21)

| | | |
|---|---|---|
| Pay | Rs. | 14,50,000 |
| D.A. | Rs. | 4,62,000 |
| H.R.A. | Rs. | 2,34,000 |
| I.R. | Rs. | 1,02,500 |
| Total | Rs. | 22,48,500 |

Deduct:

| | | | |
|---|---|---|---|
| Standard Deduction | (-) | Rs. | 50,000/- |
| H.R.A. (as per formula) | (-) | Rs. | 1,72,400 |
| P.T. | (-) | Rs. | 2,400 |
| Housing loan interest | (-) | Rs. | NIL |
| CMRF/PMRF | (-) | Rs. | NIL |
| PH allowance | (-) | Rs. | NIL |
| Medical Reimbursement | (-) | Rs. | NIL |
| EWF/SWF | (-) | Rs. | 100 |
| Interest on educational loan U/s 80E | (-) | Rs. | 42,500 |
| Health insurance premium U/s 80D | (-) | Rs. | 13,400 |
| Total | (-) | Rs. | 2,60,400 |
| Gross Income | | Rs. | 19,78,100 |

Deductions under chapter VIA

1) U/s 80CC NIL
2) U/s 80CCD NIL
3) U/s 80U NIL
4) U/s 80C
   - a) Housing loan principle NIL
   - b) P.F. 1,99,500
   - c) GIS 1,440
   - d) APGLI 24,000
   - e) LIC 38,460
   - f) PLI 5,400
   - g) NSC Bonds 12,000
   - h) PPF 12,000
   - i) Tuition Fees (2 children) 62,000

   Total 3,54,000
   Limited to (-) Rs. 1,50,000
5) U/s 80CCG (RGESS) NIL

Net Income Chargeable under Head salaries
(Gross Income - Total deductions allowed) Rs. 18,28,100

| IT to be paid (below 60 yrs. employs) | For Women | For Men |
|---|---|---|
| No Tax upto Rs. 2.5 Lakhs | NIL | NIL |
| IT from Rs. 2.5 to 5 lakhs @ 5% | 12,500 | 12,500 |
| IT from Rs.5 to Rs. 10,00,000@ 20% | 1,00,000 | 1,00,000 |
| IT from Rs.10 lakhs to Rs. 18,28,100@ 30% | 2,48,430 | 2,48,430 |
| Total | 3,60,930 | 3,60,930 |
| Educational cess @ 4% | 14,437 | 14,437 |
| Gross IT to be paid | 3,75,367 | 3,75,367 |
| Rebate u/s 87A @ Rs. 2500/- maximum (if net income belowRs.3.5 lakhs) | Not aplicable | Not applicable |
| Net IT to be paid | 3,75,367 | 3,75,367 |

NOTE:

1. IT to be paid through IT Department challan/salary deduc tions
2. TDS e-filing may be made from any Registered IT Practitio ner by DDOs
3. TAN & PAN should be taken by DDO. Any Returns to be filed with reference to TAN & PAN
4. Every employee should take PAN Cards (MANDATORY)
5. ALL employees NEED to file IT returns to IT dept in SAHAJ FORM ONLY IF NET INCOME EXCEEDS 5 LAKHS
6. Every employee should submit FORM - 16 along with calculation sheet to DDO in 1/2020 so as to enable him to make arrangements for TDS before 2/2020
7. Salary includes Pay, DA, HRA, IR, CCA, PH allowance, Addl. FP increments, arrears, surrender leave taken as per the acquittance from 03/2019 to 2/2020 and also PRC & Notional/AAS/DA/HRA/ STEP UP arrears etc.
8. It is the responsibility of the DDO to deduct the TDS at average rate of Income Tax as applicable before disbursing the Salary. To enable e-filing of TDS returns, a free TDS return preparation software is available on sites of **www.fin.nsdl.com** & IncomeTax Department.

Best compliments from:
C.V.S.Mani
Cell : 98494 70886, e-mail : maniprtu@gmail;com
G.V.S.Ramakrishna, Cell : 77806 01161,

PRTU